

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



గురువారం 3 ఏప్రిల్ 2025 6 పేజీలు


### ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం

## ప్రజలందరు వినియోగించుకోవాలి

### - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకము ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ప్రజా పంపిణీ దుకాణం 14 కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా పంపిణీ దుకాణం సందర్శించి సన్న బియ్యం పథకము ప్రారంభించారు. బియ్యం యొక్క తూకమును నాణ్యతను పరిశీలించారు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడగా వారు సన్నబియ్యము పంపిణీ గురించి తమ సంతృప్తిని తెలియజేశారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రజా పంపిణీ దుకాణాలలో అధికారులతో అనగా ఆర్డీవోలు జిల్లా పౌరసరఫరాల అధికారి. సహాయ పౌర సరఫరాల అధికారి తహసిల్దార్లు డిప్ టీ తహసిల్దారులు డిటిసిఎస్ , ఆర్ఐలతో తనిఖీలు చేయించారు



అందులో భాగంగా లబ్ధిదారులు వారి యొక్క కుటుంబ సభ్యులు అందరూ కడుపునిండా తింటున్నామని వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## ఎల్.ఆర్.ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఏప్రిల్ 30 వరకు చెల్లింపులకు అవకాశం
- సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణ, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ సదుపాయాన్ని పొడిగించిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మార్చి 31వ తేదీ నాటితో ఈ గడువు ముగియగా, ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని సూచించారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఏప్రిల్ 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. వివిధ కారణాల వల్ల రెగ్యులరైజేషన్ చేసుకోలేకపోయిన వారి(మిగతా 2లో)

## మత్తు పదార్థాల కేసులో వ్యక్తి అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు
- విలేకరి ముసుగులో చీకటి వ్యాపారం
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లాలో ఆల్ఫా జలం రాకెట్ను బిచ్కుంద పోలీసులు పట్టుకున్న సంగతి విధితమే. 263 గ్రాముల ఆల్ఫా సోలం స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపిన విషయం తెలిసిందే. అందులో మరొకరు పరారీ లో ఉన్నారని నిందితుడు శ్రీనివాస్ గౌడ్ ను బుధవారం రోజున పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న ఈ నిందితుడు A4 శ్రీనివాస్ గౌడ్ హైదరాబాదు నుండి A3 అయినా బొడ్డు కృష్ణ దగ్గర టెంపుల్ ఆర్గానిక్ ల్యాబ్ నుండి ప్రభుత్వ నిషేధిత అల్ప్రజోలమ్ కొనుగోలు చేసి అతనికి సంబంధించిన కల్లు దుకాణంలోని కల్లు లో ఆల్ఫా జోలును కలిపి అమ్మి అధిక లాభాలు సంపాదించిన ప్రజల (మిగతా 2లో)

## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల 21వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన వెంట ఉన్న అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, బుధవారం మధ్యాహ్నం నాటికి 3183.095 మెట్రిక్ (మిగతా 2లో)

### కలెక్టర్ కార్యాలయంలో

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో



# విజయవంతంగా సాగుతున్న పాదయాత్ర

**సూర్య ముర్తాడ్**

మండలం పరిధిలో మొదటి రోజు జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం పాదయాత్ర 5 గ్రామాల్లో విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి మండల ఇన్చార్జ్ డిసిపి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పాల్గొని పాదయాత్ర కొనసాగించారు. పాదయాత్రకు గ్రామాల్లో మంచి స్పందన లభించింది. ఈరోజు బుధవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర దొంకల్, ధర్మోరా, షట్పల్లి గ్రామాల్లో 10 గంటలకు ముగిసింది. మళ్లీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర తిమ్మాపూర్, పాలెం గ్రామల్లో 7 గంటలకు ముగిసింది. మొత్తానికి ఐదు గ్రామాల్లో పాదయాత్ర కార్యక్రమం ఆయా గ్రామాల్లో వీధివీధిన కొనసాగింది. పాదయాత్ర సమయంలో వీధుల్లో తిరుగుతుండగా డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ ఫోటో, గాంధీజీ ఫోటోలను చేతబట్టి పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పిస్తూ పాదయాత్ర కొనసాగించారు. పాదయాత్ర సమయంలో వీధుల్లో అక్కడక్కడ పోగైన జనంతో ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున విడుదల చేసిన సంక్షేమ పథకాలు వాటి ఫలితాలపై జనంతో చర్చించారు. పథకాలు అందిన వారు సంతోషం వ్యక్తం చేయగా, అందని వారు వారి ఇబ్బందులను నాయకుల దృష్టికి తెచ్చారు. పథకాలు అందే విషయంలో కొంచెం ఆలస్యమైనా ఇచ్చిన హామీలను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వారికి హామీ ఇచ్చారు. గ్రామ వీధుల్లో కాంగ్రెస్ జెండాలతో నాయకులు కార్యకర్తలు వెళుతుంటే ఒక పండగ వాతావరణం నెలకొంది. ఏదేమైనా పాదయాత్రలతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని బలోపేతం చేయడానికి ఇది మంచి అవకాశంగా భావించవచ్చు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల రాములు తో పాటు గిర్మాజి గోపి, నసీర్, మహిపాల్, కడపటి రాజేశ్వర్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, వై శ్రీ గంగారెడ్డి, నాగభూషణం, పర్స దేవన్న, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే కామారెడ్డి రవాణా శాఖ టాప్లో నిలిచింది

## - జిల్లా కలెక్టర్, ఎస్పీల సహకారం అభినందనీయం - డీటీవో శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**

రెవెన్యూ వసూళ్లలో కామారెడ్డి ఆర్టీఏ రాష్ట్రంలోనే టాప్లో నిలిచింది. ఈ మేరకు డీటీఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గతేడాది లక్ష్యం రూ.63 కోట్లు ఉండగా, ఈసారి రూ.73 కోట్ల లక్ష్యానికి గాను రూ. 68.19కోట్లు (92.4 శాతం) వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో సిబ్బంది ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. అలాగే, హెల్మెట్ ధరించక ఏటా సుమారు 240 మంది మృత్యువాత పడుతున్నారని, ఈ సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.కామారెడ్డి రవాణా శాఖ రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో



నిలిచింది అన్ని రకాల పనులవాసుల్లో ముందంజ నిలిచింది గత సంవత్సరం అన్ని విభాగాల్లో కలిసి ఆరు కోట్ల 31, లక్షలు వసూలు చేయగా ఈ ఏడాది 2024 25 సంవత్సరానికి 6 కోట్ల 81 లక్షల 8 099 రూపాయలు వసూలు చేసి రికార్డు సాధించారు గత సంవత్సరం కన్నా ఐదు కోట్ల 6, 6 లక్షల 700 రూపాయలు వసూలు చేశారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర సహకారంతో రాష్ట్రంలోని రవాణా శాఖ పన్నుల వసూలు ప్రథమ స్థానంలో నిలిచినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అలాగే అన్ని పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సహకారంతో కమర్షియల్ వాహనాలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లించే పనులను కూడా సకాలంలో చెల్లించడంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో వచ్చామన్నారు.కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ ఎజాజ్ అహ్మద్, ఏఎంవీఐలు భిక్షపతి, అఫ్రోజ్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాలి

**- మోచి గణేష్**

**సూర్య - బాన్సువాడ.**




సెంట్రల్ యూనివర్సిటీ భూము లను అమ్మకానికి వ్యతిరేకంగా బిఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు బాన్సువాడ బి ఆర్ ఎస్ నాయకు లు మోచి గణేష్ ఆధ్వర్యంలో బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యాసంస్థలకు కేటాయించిన భూము లను కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. యునివర్సిటీకి సంబందించిన భూములను కాపాడుకోవడానికి బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. విద్యా సంస్థలకు కేటాయించిన భూములను ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివ పురి, సంజయ్ పాల్గొన్నారు.

## నాగన్న మెట్ల బావిలో పూడికతీత పనులు చేపట్టాలి

**-డిఆర్డిఓ పిడి సురేందర్**

**సూర్య లింగంపేట్**



నాగన్న మెట్ల బావిలో ఉపాధి హామీ కూలీలతో బావిలోని మట్టిని తొలగించాలని డిఆర్డిఓ సురేందర్ అధికారులు ఆదేశించారు.ఆయన బుధవారం లింగంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రాం తంలో ఉన్న నాగన్న మెట్ల బావిని సందర్శించారు.మెట్ల బావిలో పేరు కుపోయిన మట్టిని తొలగించాలని అన్నారు. బావిలో నీళ్లు లేకపోవడంతో బావిలో ఉన్నటువంటి మట్టిని తీసివేయడానికి సులువు అవుతుందన్నారు. ఉపాధి హామీ కూలీల చేత పూడికత పనులను ప్రారంభించాలని ఆయన ఎంపీడీవోకు తెలిపారు. వీరి వెంట ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మల్లారి,ఏపీఓ నరేందర్ ఏపిఎం చామంతుల శ్రీనివాస్,కార్యదర్శి శ్రావణ్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## స్వాములకు మండల భిక్ష ఏర్పాటు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని బైరా పూర్ గ్రామంలోని విఠలేశ్వర ఆల యంలో హనుమాన్ స్వాములకు మండల బీక్షను అంగిర్గా సంజీవ్ గౌడ్ ఆధ్వర్యములో ఏర్పాటు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించి పూజా కార్యక్ర మాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. భజనలు, కీర్తనలతో, స్వామివారికి నైవేద్యం సమర్పించి భిక్షను ఏర్పాటుచేసి స్వాములకు పండ్లను పంపిణీ చేశారు. దీక్షను ఏర్పాటు చేసిన సంజీవ్ గౌడ్ కి ఆంజనేయ స్వాములు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకుడు రవీందర్ గౌడ్,మండల దీక్ష స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ ఆవిష్కరణ

### యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి -డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని... మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం, నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు చేపట్టిందని... రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన కోసం తెలం గాణ నార్కోటిక్స్ బ్యూరో (టీ-ఎన్ఏబి ) ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఏ. సుధాకర్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్.దినకర్ చిన్న,పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల కేసులో వ్యక్తి అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

ప్రాణాలకు హాని కలిగే విధంగా అల్ప్రజోలమ్ కలిపి కల్లు ను అమ్మిన నిందితుడు అయినా శ్రీనివాస్ గౌడ్ ను పట్టుకొని ఈ రోజు తేదీ 02.04 .2025నాడు రిమాండ్ తరలించడం జరిగిందని అని ఎస్పి తెలిపారు. A4 – పైయ్యర్ల శ్రీనివాస్ గౌడ్ స/ం వెంక గౌడ్, వయస్సు: 41 సంబీలు, వృతి: రిపోర్టర్ (ఈ టీవీ ప్రింట్ అండ్ ఎలెక్ట్రనిక్స్ మీడియా), నివాసం: ఇంటి నం. 4-46/1/1 మద్నూర్ గ్రామం ..నిందుతుడు దగ్గర నుండి స్వాధీన పరుచుకున్నవి ..A4 దగ్గర ఒక మొబైలు. స్వాధీనపరచుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నీషేదిత మత్తు పదార్థాలు కలిగి వున్న, సరఫరాచేసిన, అమ్మిన, వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , Addl కలెక్టర్ విక్టర్ , Addl కలెక్టర్ చందర్ నాయక్ (local body) హాజరు అయ్యారు. కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తరువాత కలెక్టర్ మాట్లాడుతూ. సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాలో జన్మించడం జరిగినదని. భువన గిరి స్థానంగా ఎన్నో పోరాటాలు చేసి సమ సమాజ స్థాపన కోసం, బడుగు, బలహీన అభ్యున్నతికి పోరాటం చేసిన మహనీయుడు అని చెప్పడం జరినది. తరువాత గౌడ సంఘ ప్రతినిధులు మరియు ఇతర సంఘాల నాయకులు పూలు అర్పించి నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలోనరేష్, పవన్, స్వప్న, సునీత, రాజేశ్వర్ మిగతా ఆఫీస్ సభ్యులు , గౌడ సంఘ నాయకులు రాజాగౌడ్ తిరుమల గౌడ్, కల్లు గీత కార్మికులు. సంఘ నాయకులు మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

(మొదటి పేజి తరువాయి)

టన్నుల బియ్యం పంపిణీ పూర్తయ్యిందని, మొత్తం కోటాలో 38 శాతం పంపిణీ జరిగిందని కలెక్టర్ వివరించారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, రేషన్ డీలర్ హిమబిందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి పార్థసారథి, నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి విక్కీ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ రిబేటు సదుపాయం గడువు పొడిగింపు

(మొదటి పేజి తరువాయి)

కోసం మరో అవకాశం కల్పిస్తూ రాయితీ సదుపాయం గడువును ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించిందని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ సూచించారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసు కోవాలని, ప్రభుత్వం పొడిగించిన రాయితీ అవకాశాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు.

## రెంజల్ ఎస్ఐగా చంద్రమోహన్ బాధ్యతల స్వీకరణ

**సూర్య రెంజల్ :**



రెంజర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా చంద్రమోహన్ బాధ్య తలను స్వీకరించారు.నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ నుండి రెంజల్ ఎస్సైగా బాధ్యతలను స్వీకరించారు. గత కొన్ని రోజులుగా విధులు నిర్వహించినటువంటి ఎస్సై సాయన్న బదిలీపై ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లడంతో ఎస్ఐ స్థానంలో జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఎస్సైగా చంద్రమోహన్ బాధ్యతలను చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి
# నిరుద్యోగ కళాకారుల సంఘం డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ పెద్దలు అనువోజు వెంకన్న చక్రాల రఘు అన్న దరువు అంజన్న నకిరే కంటి కిరణ్ అన్న నేర్నాల కిషోర్ అన్న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా ఉద్యమ నిరుద్యోగుల కళాకారుల సంఘం , కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సొంటెం సాయిలు యాదవ్ మీడియ సమావేశం లో మాట్లాడారు. కామారెడ్డి ఏప్రిల్ 2 తెలంగాణ రాష్ట్రం కోసం కామారెడ్డి జిల్లా కళాకారులం గోసి గొంగడి కాలు గజ్జలు కట్టి డప్పు సంకనేసుకుని ఊరు వాడ పల్లెల్లో పట్టణాలలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా మా ఆట ద్వారా మా పాట ద్వారా ఇంకా ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి తెలంగాణ వచ్చేదాకా తెలంగాణలో నాలుకోట్ల ప్రజల్ని ఏకం చేసి తెలంగాణ వచ్చేదాకా ధూమ్ ధామ్ చేసి కొట్లాడి తెలంగాణ తెచ్చినం తెలంగాణ వచ్చినంక మా బతుకులు రోడ్డుమీద పడ్డాయి





గత ప్రభుత్వం కేవలం 550 మందికి ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుంది మరియు ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి గారు అప్పుడు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రభుత్వం రాగానే ఉద్యమ నిరుద్యోగ కళాకారులు అందరికీ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది మాకు మాట ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వమే ఏర్పడి సంవత్సరం గడిచిపోయింది కానీ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు రాలేవు దీని పట్ల మొన్న అసెంబ్లీ సమావేశాలలో సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మరియు మెదక్ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి గారు వీళ్ళిద్దరూ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని మాట్లాడినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం సంతోషం వ్యక్తం చేస్తున్నాం వారికి కళాభివందనాలు తెలియపరుస్తున్నాం . మరియు అట్లనే తెలంగాణలో ఉన్నటువంటి సీఎంతో సహా 119 ఎమ్మెల్యేలు మంత్రులు మరియు మా కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి పెద్దలు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ మరియు కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటి పల్లి రమణారెడ్డి మరియు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు గారు కామారెడ్డి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు పిచ్చి న్యాయం చేయగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కళాకారులు ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సొంటెం సాయిలు యాదవ్ అన్యబోయిన శ్రీనివాస్ యాదవ్ సొంటెం రాజలింగం యాదవ్ బస్వాపూర్ దేవరాజ్ రెడ్డి రాజయ్య గారు ఎదురుగట్ల శంకర్ గౌడ్ వడ్ల వెంకన్న కత్తూరి కిషన్ గడ్డం శ్రీనివాస్ శీతాల శ్యామ్ యాదవ్ డప్పు స్వామి కుప్పరాల నరసింహులు ఉప్పల్వాయి నరసింహులు లక్ష్మణ్ స్వప్న బాన్సువాడ అశోక్ తదితరులు పాల్గొన్నారు ఈ వార్తను మా బాధలను ప్రభుత్వానికి తెలిసేలా ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా తెలిసేలా చేయగలరని కోరుచున్నాము కళాభివందనాలు తెలియపరుస్తున్నాము

ఇట్లు ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం కామారెడ్డి

# పార్టీ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ జెండాలు కనిపించాలి
## - జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ జెండాలు కనిపించాలని కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంసాగర్ ప్రాజెక్టు పై అతిథి గృహం వద్ద జిల్లా యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ కోసం చేపట్టిన కార్యక్రమాల్లో గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకి అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున పార్టీ బలోపేతం కోసం ప్రత్యేక కార్యక్రమాలు




చేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ కి ఫోటో కాల్ ఇబ్బంది ఉండదని పార్టీ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడితే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. అనంతరం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ముందుండి పోరాడేది యూత్ కాంగ్రెస్ నాయకులే అన్నారు. గత 10 సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా ఎన్ని ఇబ్బందులు ఎదురైన యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం కష్టపడ్డారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లు యువకులకు వచ్చే అవకాశం ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అమృతసిద్ధి, సహాయకులు గా సాయిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యోగేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు ఎం డి అబ్బు, అజీమ్, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్, బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్, కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన తహసీల్దార్ బిక్షపతి

**సూర్య నిజాంసాగం**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ బిక్షపతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గొప్ప పథకమన్నారు. ఈ సన్న బియ్యం పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతినెల లబ్ధిదారులు బియ్యాన్ని సకాలంలో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇనిస్పెక్టర్ సాయిబాబు, రేషన్ డీలర్ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజాపండరి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, సాలే నరేష్, చింతకాయల లక్ష్మణ్, వడ్డే సాయిలు, దేవయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం
### - జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజకీయ వికాసం పథకం ద్వారా అర్హులైన మైనార్టీలకు,, క్రిష్ అన్నకు సిక్కులకు జైనులకు బుద్ధి మరియు పరిశీ అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు అందించడం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల ఏప్రిల్14వ తేదీన పొడిగించినట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్ తెలిపారు. మైనార్టీ ప్రజలు క్రిస్టియన్ సిక్కు జైను, బుద్ధిష్టార్షి అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో హెల్ప్ లైన్ 809697 3346 నంబర్ ని సంప్రదించగలరు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి
### - జిల్లా పంచాయతీ అధికారి మురళి

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృశ్య గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా కడగాలన్నారు. గ్రామాల్లో ప్రతి నెల 1,11,21 తేదీల్లో బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ చేయాలన్నారు శానిటేషన్ పనులను తప్పకుండా చేయాలన్నారు. గ్రామాల్లో అవసరమున్న చోట జనాలు ఎక్కువగా ఉండే ప్రదేశంలో వేసవికాలం దృశ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోని నర్సరీలను ఎండాకాలంలో ఎండిపోకుండా చూసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు ఈ సమావేశంలో నిజాంసాగర్ ఎంపీడీవో గంగాధర్, మహమ్మద్ నగర్ ఎంపీడీవో అనిత, కార్యదర్శులు పాల్గొన్నారు,

## భాష నైపుణ్యం పై ఒక రోజు అవగాహన, పోస్టర్ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల,కామారెడ్డి, సమావేశ మందిరంలో ఈనెల 4వ తారీఖు శుక్రవారం న' త్రో ద లెన్స్ ఆఫ్ లిట్రేచర్ – ఏ విజినరీ జర్నీ ఇన్ రీడింగ్ అనే అంశం పై నిర్వహించనున్న ఒక రోజు వర్క్షాప్ పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యాశాల విద్యార్థులకు చదువులో సాహిత్య పఠనం, భాషా నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకొనుటకు ఉపయుక్త కరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్,ఐక్యు ఏసి సమన్వయకర్త అంకం జయప్రకాష్ , ఆంగ్ల సహచార్యులు ఖదీర్ ఉన్నిసా బేగం,హిందీవిభాగధిపతి డాక్టర్ జి. శ్రీనివాస్ రావు ఆంగ్లఅధ్యాపకులు ఫర్హీన్ ఫాతిమా, పి సత్యనారాయణ , అఫ్రీన్ ఫాతిమా, ఆర్. ప్రభాకర్ గౌడ్, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ కు యువకుడు బలి

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లాలో ఆన్ లైన్ బెట్టింగ్ కు మరో యువకుడు బలయ్యాడు బెట్టింగ్ లో నష్ట పోయి ఆత్మ హత్యకు యత్నించి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పూర్తి వివరాలు ఇలా వున్నాయి. నిజామాబాద్ రూరల్ మండలం ఆకుల కొండూరు గ్రామానికి చెందిన ఆకాష్ కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే ఆకాష్ ఆన్ లైన్ బెట్టింగ్ బానిసయ్యాడు. ఈ క్రమంలో ఐదు లక్షల రూపాయలు నష్ట పోవడంతో మార్చ్ 23న గడ్డిమందు తాగాడు. ఇది గమనించిన కటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.

## రాష్ట్రంలో పలు జిల్లాలకు వర్ష సూచన.

**సూర్య - మోపాల్**



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, కామారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల, జిల్లాల్లో రాత్రి పూట వర్షం పడొచ్చని పెర్కొంది. రాత్రి నుంచి తెల్లవారు జామున వరకు ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ లో వాతావరణం పొడిగా ఉంటుందని ప్రకటించింది.

### తీరు మారని కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు

# అస్తవ్యస్తంగా మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థిని విద్యార్థులకు కీలకమైన పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రంలో అస్సవస్తంగా ముగిసాయి. మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల యజమాన్యంతో కొందరు ఉపాధ్యాయులు కుమ్మక్కై వారి పిల్లలకు అత్యుత్తమ ర్యాంకులు వచ్చే విధంగా ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒకరిద్దరూ ఉపాధ్యాయులు చేసిన నిర్వాహకం వల్ల ఉపాధ్యాయులకే చెడ్డపేరు వచ్చింది. గతంలో బిక్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు ఇతర జిల్లాల నుండి విద్యార్థులు చదువుకునేందుకు వచ్చేవారు. కానీ నేటి తరం ఉపాధ్యాయులలో కొందరి తీరు వల్ల ఉపాధ్యాయులందరికీ చెడ్డ పేరు వస్తుంది. గత సంవత్సరం మండల కేంద్రానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు మండలంలోని ఓ గ్రామంలో ఐదవ తరగతి విద్యార్థినీ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చి మహిళా న్యాయమూర్తి నిజ నిర్ధారణ చేసి సదరు ఉపాధ్యాయుని 14 రోజుల రిమాండ్ కు తరలించగా, జిల్లా విద్యాధికారి అతనిని సస్పెండ్ చేశారు. ఈ ఉదాంతం మర్చిపోకముందే పదవ తరగతి పరీక్షల్లో తమ పుత్ర రత్నాలు అత్యుత్తమ మార్కులు సంపాదించాలనె లక్ష్యంతో వారికి ముడుపులు అప్పగించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాగా పదవ తరగతి పరీక్ష తొలి రోజు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలోకి ఓ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు ఏకంగా సెల్ ఫోన్ తీసుకొని పరీక్షా కేంద్రంలో కూర్చోగా, సంబంధిత ప్రభుత్వ ఉపాధ్యాయులు అతనికి రాచ మర్యాదలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టడంతో సదరు ప్రైవేటు ఉపాధ్యాయుడు అక్కడి నుండి వెళ్లిపోయాడు. దీనిపై కొందరు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చెయ్యగా రెండు రోజులపాటు స్పెషల్ స్క్వాడ్ వచ్చి వెళ్ళగా తిరిగి పరీక్షలు ముగిసే వరకు ఓ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల పుత్రరత్నాలకు అనుకూలంగా వ్యవహరించి అబాసుపాలయ్యారు. అలాగే బయో సైన్స్ పరీక్షల్లో ఓ ఇన్విజిలేటర్ ఏకంగా పరీక్ష సమయం మూయాకముందే జవాబు పత్రాలను లాక్కోవడంతో సంబంధిత విద్యార్థులు తాము తీవ్రంగా నష్టపోయామని కన్నీటి పర్వంతమయ్యారు. ఈ విషయంలో కొందరు ఉపాధ్యాయులు చేసిన తప్పిదం వల్ల తమకు చెడ్డపేరు వస్తుందని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, అలాంటి ఉపాధ్యాయులను చూసి ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు చెప్పిన వారికి కాకుండా మరో వ్యక్తికి ఓటు వేసి గెలిపించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.



మొత్తానికి మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు అబాసుపాలయ్యాయి. కొందరు ఉపాధ్యాయుల వల్ల చెడ్డ పేరు వచ్చింది మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షల్లో తొలి రోజు జరిగిన పరీక్షల్లో ఓ ప్రైవేట్ పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలోకి సెల్ ఫోన్ తో వచ్చినా కూడా ఆయనకు రాచ మర్యాదలు చేయడం వల్ల విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని మండల కేంద్రానికి చెందిన శ్రావణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో తమకు నచ్చిన వారికి జోరుగా మాస్ కాపీయింగ్ కు పాల్పడ్డారని ఈ విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా ఫిర్యాదు చేసినట్లు, ఇకనుండి అయినా కొందరు ఉపాధ్యాయులు తమ తీరును మార్చుకొని విద్యార్థులకు చక్కని ప్రవర్తన నేర్పాలన్నారు.

# సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ లక్ష్యం

### - జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**సూర్యకామారెడ్డి/బీబీపేట్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన లభిస్తోందని అయన అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం 3 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయనుందని ఇందులో 60 శాతం నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు దాదాపు 5 లక్షల మందికి 6,000 కోట్ల మేర ఈ రుణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ అమలు చేయడం రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు అని అన్నారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు



నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రాజీవ్ వికాసం, పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## బంజారాలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

**సూర్య - మోపాల్**



బంజారాలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించక పోతే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని, అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని లంబాడి హక్కుల నగరవేరి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాథోడ్ సుందర్ నాయక్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కారణంగా ముందస్తు ఐదవ టౌన్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం జరిగిందని, అరెస్టులతో పోరాటాలను ఆపలేరని అన్నారు. మంత్రి వర్గంలో బంజారాలకు సముచిత స్థానం కల్పించాలని, లేని పక్షంలో రేవంత్ రెడ్డిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రాందాస్,రాథోడ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య. బీర్కూర్.**

బీర్కూర్ మండలంలోని రైతు నగర్, అన్నారం గ్రామాలలో బుధవారం రోజు మిర్జాపూర్ సొసైటీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ దళారులకు రైతులు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకన్న, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో బుధవారం రెండు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, కాలిక్, సాయ గౌడ్, సిద్దు పటేల్, నర్సింలు, మోయిన్, కిష్టయ్య, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

## విజేత యువజన కళా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసాకొత్తూర్ గ్రామంలో విజేత యువజన కళా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగ పురస్కరించుకుని ఉగాది రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించరు. వరుసగా విద్యార్థులకు సెలవులు రావడంతో బుధవారం రోజున గెలుపొందిన విద్యార్థులకు విజేత యువజన కళా సంఘం అధ్యక్షుడు బద్దం రవి చేతుల మీదగా పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి భవిష్యరాణి, రెండో బహుమతి శాంతి మూడవ బహుమతి శివచరణ్ లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విజేత యువజన కళా సంఘం అధ్యక్షుడు రవి, సెక్రటరీ పెద్ది నవీన్, ,ఉట్నూరి నరేష్,వినయ్, రాజేష్ ఇతరులు పాల్గొన్నారు...

## చిన్నారులకు టీకాలు సరైన సమయంలో ఇప్పించాలి

**సూర్య- బిక్కనూర్**



చిన్నారులకు తల్లిదండ్రులు సరైన సమయంలో టీకాలు ఇప్పించాలని మండల వైద్యాధికారి యెమిమా చెప్పారు. బుధవారం పట్టణంలోని మొదటి ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నారులకు ఇస్తున్న టీకాలను ఆమె పరిశీలించారు. చిన్నారుల టీకాలకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సూచనల మేరకు చిన్నారులకు టీకాలను ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు రేణుక, సంతోషి, లావణ్య, వనజ, సుకన్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పర్యటనను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర్తి ప్రీతమ్ తొలిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా నేడు గురువారం మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద ఆయనకు ఘన స్వాగతం పలకాలని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా లోని సదాశివ నగర్ మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి వెళుతూ ఆయన టోల్ ప్లాజా వద్ద కొద్దిసేపు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యకర్తలతో మాట్లాడుతారని, మండలంలోని ఎస్సీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**సూర్య,భీమ్‌గల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కొరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఐదో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నల్లూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఐదో వార్డ్ లో రేషన్ డీలర్ సుధాకర్ షాప్ లో సన్న బియ్యాన్ని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వార అందజేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీని నిలుపు కుంటున్న ఘనత రేవంత్ సర్కార్ కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శెవ్వ కృష్ణ, రాము, గంగాధర్, శ్రీనివాస్ జంబూక తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిరసన కార్యక్రమాలు

**సూర్య వేల్పూర్**

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అవమానకరమైన అనుచితమైన మాటలను మాట్లాడినందున కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నిరసన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన నేపథ్యంలో ఈరోజు వేల్పూర్ మండలం కుకునూరు ,కోమన్ పల్లి, అంక్సాపూర్, పోచంపల్లి, వెంకటాపూర్ పడగల్, గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అంబేద్కర్ గారిని విమర్శించి అవమానకరమైన వ్యాఖ్యలు చేసినందున తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ గ్రామాన పాదయాత్ర నిర్వహించి తమ నిరసన



వ్యక్తం చేస్తున్నారు. హెూం మంత్రి పార్లమెంట్ సమావేశంలో రాజ్యసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని అంబేద్కర్ పేరు జపించడం పార్టీకి ఒక జపం గా మారిందని కాంగ్రెస్ పార్టీకి ఒక ఫ్యాషన్ అయిపోయిందని అవమానకరమైన మాటలు మాట్లాడినందున ప్రతి గ్రామ గ్రామాన అంబేద్కర్ అవమానపరిచిన హెూంమంత్రికి తగిన బుద్ధి చెప్పే విధంగా చేస్తామని కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు. కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ పేరు బదులు ఆ దేవున్ని తలుచుకొని ఉంటే వారికి స్వర్గంలో స్థానం లభించేదని మాట్లాడిన మాటలు చాలా జుగుప్సాకారంగా ఉన్నాయని దేశ ప్రజలందరినీ కించపరిచినట్టుగానే భావిస్తున్నామని అన్నారు.

ఈ పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు జాగిరియాల చరణ్, రాజ మత్యం ,గంగావలి రాజేందర్, భూమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సారెడ్డి, ఈ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

## - బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ



అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థలోని దౌర్జన్యాలను ఎండగడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నులు లేని వ్యవస్థను నెలకొల్పి గొప్ప పరిపాలనను అందించారని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికులు ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, సి.గంగాధర్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారయ్య గౌడ్, నాయకులు చెరకు లక్ష్మణ్ గౌడ్, రత్నాకర్ గౌడ్, తాళ్లపల్లి రాజా గౌడ్, సేపూరి సుమన్ గౌడ్, నాగరాజు గౌడ్ బండి సాయా గౌడ్ మాజీ కార్పొరేటర్ ఉమా శ్రీనివాస్ గౌడ్, అధిక సంఖ్యలో గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొందాం - వర్షపు నీటిని ఒడిసి పడదాం

## - మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు

**సూర్య -బాన్సువాడ**

రాబోయే వర్షాకాలంలో వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడానికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. బుధవారం బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. బాన్స్వాడ మున్సిపాలిటీ సమీపంలో ఎండిపోయిన బోర్ వద్ద బోర్ చుట్టూ ఇంకుడు గుంతను ఏర్పాటు పనులను మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంచడానికి ఇంకుడు గుంతలు అవసరమని అన్నారు. రోజు రోజుకి నీటి అవసరాలు పెరుగుతున్నాడంతో ప్రజలు బోరు మోటర్ల పై ఆధారపడుతున్నారని, బోరు మోటర్ రీఛార్జి కావాలంటే ఖచ్చితంగా ప్రతి కుటుంబం ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో వర్షపు నీటిని ఒడిసి పట్టడానికి మున్సిపాలిటీ తరఫున అనువుగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంకుడు గుంతల వల్ల వృధాగా పోయే వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించి భూగర్భ జలాలను పెంపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి తుల శీను, విట్టల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

### పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గెరిగంటి నర్సింలు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బుధవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింలు పార్టీ కోసం ఎంతో కృషి చేశాడని, ఆయన కుటుంబానికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్. మండల ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అరిగే నర్సింలు, బిజెపి యూత్ నాయకుడు సిద్దు పార్టీ కార్యకర్తలు ఉన్నారు

### వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: ఎంఈఓ

**సూర్య- బిక్కనూర్**



ఈనెల 9వ తేదీ నుండి ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యా వనరుల అధికారి రాజ గంగారెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని మల్లుపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో మంచినీటి ఏర్పాటును పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు.

# జంగంపల్లిలో ఉచిత సన్న బియ్యం పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకాన్ని బుధవారం మండలంలోని జంగంపల్లి లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎప్పుడైనా సన్నబియ్యం అందజేసిందా అని అడిగారు. ఇకనుండి ప్రతి నెల ఉచితంగా సన్నబియ్యాన్ని అందజేస్తామని లబ్ధిదారులకు వివరించారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల డిసిసిబి డైరెక్టర్ గాండ్ల సిద్ధరాములు, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేష్ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు

### హనుమంతుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



హనుమంతుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి చెప్పారు. బుధవారం మండలంలోని బస్వాపూర్ శివారులో ఉన్న ప్రసిద్ధ హనుమాన్ ఆలయ ఆవరణలో హనుమాన్ మాలాదారులకు బీక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు పురం రాజమౌళి కుటుంబ సభ్యులు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీక్షా కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ క్యాషియర్ పురం రాకేష్ దంపతులు, హనుమాన్ మాలదారులు బుర్రి గోపాల్, రంజిత్ వర్మ, సత్య గౌడ్, హనుమాన్ మాలదారులతోపాటు పట్టణానికి చెందిన వ్యాపారులు, రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు

### మూడవ రోజు వైభవంగా "మహా గణపతి పూజ"

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ సమేత ధ్వాజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా పురోహితులు వద్యాల కృష్ణ బాబు శర్మ,సంతోష్ కుమార్ శర్మ అధ్వర్యంలో మహా గణపతి పూజ,మండప ఆరాధన, పంచసూక్త హవనం,చతుర్వేద స్వహకారములు,పుష్పార్చన,విష్ణు సహస్రనామ పారాయణం, దాన్యదివాసం, శయ్యదివాసం, మహాపూజ, హారతి,మంత్రపుష్పలం,చతుర్వేద హవానా సేవలు,కుంకుమార్చన,తీర్థప్రసాద వితరణ,అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు గోపు రంజిత్ కుమార్,బండి సంజీవ్,జింక అడేందర్, గంగయ్యా, కిరణ్, శేఖర్, ఒడ్డేన్న, శంకర్, హన్మండ్లు, శ్రీనివాస్, సాయిలు,మహేష్,రాజు,ప్రసాద్,గంగాధర్, పోశెట్టి,మనోజ్,యూత్ సభ్యులు,ప్రజలు,మహిళలు, యువకులు,తదితరులు,పాల్గొన్నారు.

### మొబైల్ ఫోన్ల విషయంలో అజాగ్రత్త పనికిరాదు

#### - సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి,**




సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఫోన్ లను ఫిర్యాదుదారులైన బిమరి రాజ శేఖర్ ,నెల్లి జ్యోతి కు బుధ వారం స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జా మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది బాధితులు వివిధ రకాల మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటున్నారని ఫిర్యాదులు రాగ వారి ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సెల్ ఫోన్లు అందజేస్తున్నమని తెలిపారు. బాధితులు మొబైల్ ఫోన్ల విషయంలో ఆజాగ్రత్తగా ఉండకూడదు ,అని మొబైల్ ఫోన్లో ఎన్నో విషయాలు అందులో ఉంటాయని సెల్ఫోన్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

# పాదయాత్ర ప్రారంభం...!!! - పాల్గొన్న సునీల్ కుమార్ రెడ్డి..

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



జై బాపూజీ, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ఉదయం మండలంలోని వెంచిర్యాల గ్రామంలో తోటి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా రెంజర్ల గ్రామానికి రాగానే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలకు సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడుపై ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని ఆయన ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు. మన రాజ్యాంగాన్ని కాపాడుకుందమంటూ, అహింస, శాంతి సిద్ధాంతాలను ఒక వైపు, మరోవైపు జాతిపిత మహాత్మ గాంధీ సిద్ధాంతాలను సైతం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని గుర్తుచేశారు. అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో 'ఉద్యమ కార్యాచరణ' ను ఏఐసీసీ అగ్రనాయకత్వం రూపొందించిందన్నారు. 130 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5,97,608 గ్రామాల్లో మరియు 7,933 పట్టణాల్లో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వంతో కూడన భారతదేశ నిర్మాణానికి కోటానుకోట్ల సంఖ్యలో దృఢ నిశ్చయంతో జీవితాలను కోనసాగిస్తున్న భారతీయులను ఏకం చేయడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజంపేట మండలంలో రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు బుధవారం రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిర్వహించే స్టాక్ రిజిస్టర్, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను ఆయన పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్ ప్రకారమే ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా లేదా అన్నది ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. అలాగే ప్రతి షాపులో లబ్ధిదారుల సంఖ్య ఎంత ఉందో తెలుసుకోవడానికి అక్కడి అధికారులు, డీలర్లను ప్రశ్నించారు. అధికారి మాట్లాడుతూ, ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో రేషన్ బియ్యం అందేలా చూడాలని, ఎవరికి కూడా ఇబ్బంది కలగకుండా సరఫరా కొనసాగించాలని సూచించారు. బియ్యం సరఫరా విషయంలో ఏవైనా లోపాలు ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రేషన్ డీలర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామానికి చెందిన కోర్పోతు నవీన్ కుటుంబానికి లింగంపేట్ మేస్త్రి సంఘం తరపున బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం గుండెపోటుతో నవీన్ మృతి చెందారు. అతను మేస్త్రి పని చేసుకుంటు జీవించేవాడు ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల తోటి మేస్త్రీలు నవీన్ కుటుబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవులు,గంట బాబు,రాఘవ,రమేష్, రామారావు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, యాదగిరి,రవి,రమేష్, వెంకటేష్,వెంకటేశ్వర్లు ,శ్రీకాంత్, మేస్త్రీలు పాల్గొన్నారు

## రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలు

**-కుస్తీ విజేత అక్షయ్ సోలాపూర్**

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల సమీపంలోని పెద్దవాగు ప్రాంతంలో ఉన్న మత్తడి పోచమ్మ ఆలయం వద్ద ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఇట్టి కుస్తీ పోటీలు రసవత్తురంగ సాగాయి. కుస్తీ పోటీలో సోలాపూర్ కు చెందిన అక్షయ్ విజేతగా నిలివగా ద్వితీయ కుస్తీ వీరుడు సరిచంద్ గెలుపొందారు. వీరికి లింగంపేట్ మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు కుస్తీ పోటీలో ప్రధమ బహుమతి గెలుచుకున్న అక్షయ్ కు మూడు తులాల వెండి కడియం,ద్వితీయ బహుమతి గెలుచుకున్న సరిచేందుకు రెండు తులాల వెండి కడియం బహుకరించారు. నాందేడ్ కు చెందిన పల్లవి శ్రామావ్ పవర్ అనే 15 సంవత్సరాల అమ్మాయి కుస్తీ పోటీలో పాల్గొని మగవారిని సైతం ఓడించి మంచి ప్రతిభ కనబరిచింది ఆమెను పలువురు అభినందరించారు. కుస్తీ పోటీలను భక్తులు ఇతర మండలాల నుంచి విచ్చేసిన ప్రజలు ఆసక్తితో తిలకించారు. ఎలాంటి గొడవలకు తాగకుండా లింగంపేట ఎస్సై వెంకట్రావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రైతుకు మద్దతు- మహిళకు సాధికారత..

**కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో.ఏపీఎం భూమేశ్వర్ గౌడ్ ..**

**సూర్య- నవీపేట్**



రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, ఐకెపి మహిళల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళా సంఘాలను మరింత బలోపేతం అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ అన్నారు. మండలంలోని నాగేపూర్, కోస్లి గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు ఇస్తుందని రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలని అన్నారు. మహిళా సంఘ కొనుగోలు కేంద్రాలకు రైతులు సహకరించి కొనుగోలు వేగవంతం అయ్యేలా చూడాలని మండల అధ్యక్షురాలు ఉషారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ వినోద్, సిసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వరూప, సరిత, మహిపాల్, లక్ష్మీనారాయణ గౌడ్, మహేష్, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని జలాల్ పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గుర్ల విమల భర్త, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుర్ల లక్ష్మయ్య బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం సాయంత్రం లక్ష్మయ్య ఇంటికి వెళ్లి లక్ష్మయ్య మృతదేహం పై పూలమాలలు వేసి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి నివాళులు అర్పించారు. గౌర్ల లక్ష్మయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి, అన్ని విధాల వారికి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి, జలాల్ పూర్ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ, నాయకులు దుర్గారెడ్డి, శ్రీనివాస్, ఎండి ఫరీద్, బాబు రావు వంశీ కృష్ణ గౌడ్, తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



కుల మతాల వివక్ష లేకుండా సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం, సమ సమాజ స్థాపనే ద్యేయంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కృషి చేశారని,సర్వాయి పాపన్న సేవలు చరిత్రను నిలిచిపోతాయని మండల గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మండల గౌడ సంఘం నాయకులు, బహుజనులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిల్చాడని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వంశీకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎండి ఫరీద్, మచ్చేందర్ గౌడ్, సంగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో పేదల్లో సంతోషం.

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్.**

**సూర్య నిజాంసాగర్ -**



రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీతో పేదల్లో సంతోషం కనబడుతుందని, సంతోషంగా ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం పనిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రహిమాన్,, అనీస్ పటేల్, గాండ్ల రమేష్, లక్ష్మణ్ దాస్ , రాము రాథోడ్, బ్రహ్మం,, చాంద్ పాషా, షాదుల్, ఖలీల్, జమీల్, సత్య గౌడ్, రాజు, మౌలాజి,, బాబు మియా, పసుల రాములు, జగన్, శివ, నజీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, జ్ఞానేశ్వర్, నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రీతమ్ దేశాయ్ హఠాన్మరణం

**మరణానంతరం నేత్రాలను దానం చేసిన నేత్రదాత**

**- ప్రీతమ్ దేశాయ్ నేత్రదాతకు నివాళులు**

**సూర్య బోధన్**

సీనియర్ న్యాయవాది వెంకటేశ్వరరావు దేశాయ్ - బోధన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సునీతా దేశాయ్ దంపతుల కుమారుడు, యువ నాయకుడు ప్రీతమ్ దేశాయ్ మంగళవారం మధ్యాహ్నం బోధన్ పట్టణంలో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ప్రీతమ్ దేశాయ్ వయస్సు 46 సంవత్సరాలు.. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. మరణానంతరం ప్రీతమ్ దేశాయ్ నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు దానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆయన నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు పంపించారు. మరణానంతరం నేత్రాలను దానం చేసి ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన ప్రీతమ్ దేశాయ్‌కు లయన్స్ మాజీ డిస్టిక్ గవర్నర్ పి. బసవేశ్వర రావు, వివిధ లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రీతమ్ దేశాయ్ అంత్యక్రియలు బుధవారం ఉదయం 11 గంటలకు వారి స్వగ్రామం రుద్రూర్ మండల కేంద్రంలో నిర్వహించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రీతం దేశాయ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం

**సూర్య బోధన్**

రుద్రూర్ వాస్తవ్యులు, బోధన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సునీత దేశాయ్, బోధన్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయ్ కుమారుడు ప్రీతం దేశాయ్ మంగళవారం గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రీతం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకుని బుధవారం పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి రుద్రూర్ లోని వారి ఇంటికి వెళ్లి ప్రీతం దేశాయ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. వెంకటేశ్వరావు దేశాయ్‌ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో బుధవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంను స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్ మాట్లాడుతూ ఉగాది కానుకగా రాష్ట్ర ప్రజలకు రేషన్ ద్వారా పౌష్టికాహారం అందించేలా కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇక ప్రతి నెల లబ్ధిదారులకు రేషన్ ద్వారా సన్న బియ్యంను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..